www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 20 నవంబర్ 2023
5
చిత్తూరు

21న తడలో సిఎం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21వ తేదీన తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలం మాంబట్టు అపాచీ పరిశ్రమ సమీపంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం 2023 సందర్భంగా పలు అభివద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో చిన్నపాటి లోపలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి అధికారులకు సూచించారు. ముందస్తు భద్రత లైజన్‌లో భాగంగా ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి 21వ తేదీ ఉదయం 9.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 10.20 గంటలకు మాంబట్టు సెజ్ హెలిపాడ్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం 10.45 గంటలకు బహిరంగ సభ ప్రాంగణం చేరుకొని ఫోటో ఎక్జిబిషన్ సందర్శన, మత్స్యశాఖ, ఆర్అండ్ బి, ఇరిగేషన్ శాఖల పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలనుద్దేశించి సిఎం ప్రసంగించి. మధ్యాహ్నం 12.40 గంటలకు హెలిపాడ్ వద్ద ప్రజాప్రతినిధులతో, స్థానికులతో మాట్లాడి 1.45 గంటలకు హెలిపాడ్ నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 2.15 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ఏఎస్ఎల్‌లో భాగంగా తడ మండలం మాంబట్టు సెజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంగణాన్ని సిఎం కార్యక్రమం ఏర్పాట్లపై స్థానిక సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, జెసి డికె బాలాజీ, ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సిఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. సభావేదిక వద్ద ఫోటో ఎక్జీబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు, సభా ప్రాంగణంలో సీటింగ్ ఏర్పాటు, తాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, మోబిలైజేషన్, శానిటేషన్, మెడికల్ క్యాంపు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఇంటర్నెట్ సౌకర్యం, సిసిటివి కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ, అంబులెన్స్, 108, అభివద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన శిలాఫలకాల ఏర్పాటు తదితరాల ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్డీఓలు శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, సూళ్లూరుపేట చంద్రముని, గూడూరు కిరణ్‌కుమార్, ఏఎస్పీలు కులశేఖర్, విమల కుమారి, వెంకట్రావు, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్ అండ్‌బి అధికారి సుధాకర్ రెడ్డి, నెల్లూరు ఎస్ఈ ఏపీఎస్పీడీసీల్ విజయన్, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి, ప్రజాప్రతినిధులు

గ్రంథాలయాల్లోనే విజ్ఞానం

గ్రంథాలయ ఛైర్‌పర్సన్ మధుబాల

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం వల్ల విజ్ఞానాన్ని పెంచుకోవచ్చని గ్రంథాలయ చైర్‌పర్సన్ మధుబాల తెలిపారు. గ్రంథాలయ 56వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను పాఠకుల అభివద్ధికి అనుగుణంగా ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఆటకుల అభివద్ధికి తగ్గట్టుగా డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఎలాంటి కార్యక్రమాలను చేపట్టారు?

చైర్‌పర్సన్: ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. వారోత్సవాలను పురస్కరించుకొని రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చాం. 20వ తేదీ సోమవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు అన్ని జిల్లా గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నాము.

ప్రజాశక్తి: గ్రంథాలయ వారోత్సవాలు ఎలా జరిగాయి?

చైర్‌పర్సన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతమయ్యాయి. గ్రంథాలయ ప్రాధాన్యతను సామాజిక స్పృహ విద్య ప్రాధాన్యత చాటి చెప్పేలా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలని భావించాము. ఈ మేరకు విద్యార్థుల్లో సజనాత్మకత వెలికి తీసేందుకు రక్తత్వ వ్యాసరచన చిత్రలేఖన మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే గ్రంథాలయ సమస్త ఏర్పాటుకు సహకరించిన వారికి రచయితలు కమాకవులకు సన్మానాలు చేయడం జరిగింది మహిళా దినోత్సవం నిర్వహించి మహిళల యొక్క ప్రాధాన్యత తెలియజేశాము.

ప్రజాశక్తి: గ్రంథాలయ అభివద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

చైర్‌పర్సన్: రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివద్ధికి పూర్తి సహకారం అందిస్తోంది. ఈ మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను ఆధునీకరిస్తున్నాము. ప్రతి గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన నూతన పుస్తకాలను ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని రకాల దినపత్రికలను అందుబాటులో ఉంచుతున్నాం. శిథిలావస్థకు చేరిన గ్రంథాలయాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగింది.

ప్రజాశక్తి: నేటి విద్యార్థులు యువతకు గ్రంథాలయ చైర్పర్సన్‌గా ఏమి చెప్పదలుచుకున్నారు?

చైర్‌పర్సన్: విద్యార్థులు, యువత స్థానికంగా ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవడంతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయి. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను కూడా గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచాము. సమయం దొరికినప్పుడల్లా ఎక్కువసేపు గ్రంథాలయాల్లో గడపడం ఎంతో ఉపయోగకరం ఈ విషయాన్ని విద్యార్థులు యువకులు గుర్తించాలి.

మట్టి అమ్ముకుని గుంతలు మిగిల్చారు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మట్టిని దోచుకుని, రూ.5 కోట్లు కొల్లగొట్టి, తీరా రోడ్లలో గుంతలో మిగిల్చారంటూ స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిపై జనసేన, టిడిపి నాయకులు విమర్శలు చేశారు. ఆ రెండు పార్టీల అధినేతల పిలుపుమేరకు ఆదివారం 'గుంతల ఏపీకి దారేది? అంటూ జనసేన టిడిపి నాయకులు పట్టణంలోని అక్కుర్తి రోడ్డులో నిరసన తెలిపారు. రోడ్లపై వర్షపు నీరు నిల్వ చేరిన గుంతల్లో వద్ద ఫ్లకార్డులు చేత బట్టి జగనన్న ఇదేనా నీ అభివద్ధి అంటూ ఎద్దేవా చేశారు. గుంతల రోడ్ల చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో 'గుంతల రాజ్యం ఏపీ', 'వ ఏపీ హేట్స్ జగన్' పేరిట హాష్ టాగ్ లతో నిరసన తెలియజేశారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కోట వినుత, టీడీపీ తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షాన ప్రభుత్వం : మంత్రి రోజా

నంబకంలో నూతన రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- నగరి: రైతు పక్షాన ప్రభుత్వం ఉందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. ఆదివారం మండలంలోని నంబకం గ్రామంలో రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ప్రారంభించి రైతులకు అందుబాటులో తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రైతుకు అన్నిరకాల సదుపాయాలను అందుబాటులోనే అందించడానికి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. విత్తనాలు ఎరువులు దూర ప్రాంతాలకు వెళ్లి తీసుకువచ్చే కష్టం లేకుండా గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రంలోని పొందవచ్చు అన్నారు. వ్యవసాయ సంబంధిత సలహాలు కూడా రైతుకు అత్యంత సమీపంగానే అందుతుందన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ అంటూ పక్కకు నెడితే ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయాన్ని పండగగా మార్చింది అన్నారు. రైతు పక్షాన నిలబడే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నయ్యప్ప, ఢిల్లీ, ఆర్‌బికే ఛైర్మన్ బుచ్చిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఎంపీడీవో లీలా మాధవి, వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్, ఎంపీటీసీ గుణశేఖర్‌రెడ్డి, సర్పంచులు, పాల్గొన్నారు.

దిశ చట్టంతో మహిళలకు మెరుగైన రక్షణ

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన దిశ చట్టం మహిళల రక్షణకు ఎంతో దోహదపడుతోందని చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. వి.కోట శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దిశ చట్టం, మహిళా సాధికరతపై చర్చ నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుకెళ్తున్న తరుణంలో రాజకీయంగా ముఖ్యమంత్రి మహిళలకు పెద్దపీట వేశారని తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించే లక్ష్యంతో దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో దిశా చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. మహిళలు, విద్యార్థినులు ప్రతిఒక్కరూ దిశా ఆప్‌ను డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా వికోట కళాభారతి సాంస్కతిక సంస్థ అధ్యక్షులు రఘుపతి కలలకు చేస్తున్న కషిని గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ప్రత్యేకంగా సన్మానించారు. వైద్యాధికారిణి డి.మౌలిక, మహిళా పోలీస్ మహేశ్వరి, హాస్టల్ వార్డెన్ ఉమాదేవి, ఉపాధ్యాయురాలు మంజుల, రేవతి, గ్రంథాలయ సిబ్బంది మొహ్మద్ వహబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స కన్నా నివారణే ముఖ్యం

డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రాణాలు తీసే క్యాన్సర్, గుండె వ్యాధుల విషయంలో చికిత్స కన్నా ముందస్తు నివారణే ముఖ్యమని ప్రముఖ ఎముకల వైద్యనిపుణుడు, వ్యాపార, రాజకీయవేత్త డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు నాయుడు సతీమణి డీకే సత్యప్రభ మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రోటరీక్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. తిరుపతికి చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైట్‌ఫీల్డ్ (బెంగుళూరు) సంస్థ సంయుక్తంగా గుండె, క్యాన్సర్, ఆర్థో విభాగాలకు సంబంధించి వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. సుమారు 200 మంది రోగులు శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. 16 మందిని ఆపరేషన్ల నిమిత్తం తిరుపతి వైదేవి ఆసుపత్రికి రెఫర్ చేశారు.

గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయండి : జెడ్‌పి సీఈవో

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్, చిత్తూరు: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీరాజ్ శాఖ కీలకమని జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశపు మందిరం వైఎస్ఆర్ సభావేదికలో జిల్లాలోని విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పి సీఈవో మాట్లాడుతూ గ్రామాల సర్వతో ముఖాభివద్ధికి కషిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను సులభతరం చేయడం జరిగిందని, ప్రజల ఇంటి ముంగిటికే ప్రభుత్వసేవలు అందుతున్నాయని అన్నారు. ఈ సచివాలయ వ్యవస్థలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అధికంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పని చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయతీ రాజ్‌శాఖ కేటాయించిన విధులను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మండలస్థాయిలో కూడా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించడం, ఆదాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవడం, గ్రామ పంచాయతీలో చేయవలసిన పనులు, నిర్వహించాల్సిన రికార్డులు, గ్రామపంచాయతీలో తనిఖీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల విధులు బాధ్యతలు తదితర అంశాలపై శిక్షణాకార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో డిపిఆర్‌సి కోఆర్డినేటర్ షణ్ముగం, డిఎల్‌పిఓలు నగరి, పలమనేరు, కుప్పం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు

గ్రంథాలయ ఛైర్‌పర్సన్ మధుబాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గ్రంథాలయ ఛైర్‌పర్సన్ మధుబాల అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం భారత మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య విద్యార్థులకు దిశ చట్టంను గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియాలన్నారు. మహిళలు శారీరకంగా, మానసికంగా దఢంగా ఉండాలన్నారు. ఆత్మీయఅతిధిగా రోజాప్రియ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య, వైద్య, ఆరోగ్య విషయాలను తెలియచేశారు. విశిష్ట అతిధి డిపిఆర్ఓ పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంకు రావడం దినచర్యగా భావించి జ్ఞానాన్ని అభివద్ధి చేసుకోవాలి తెలియచేశారు. నవ్యాంధ్ర రచయితల అధ్యక్షులు కే.విమల మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా పుస్తక పఠనము అలవాటు చేసుకొని విజ్ఞానం పెంపొందించుకొని ముందడుగు వేయాలని తెలిపారు. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కే.విమల అతిధులందరినీ సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ, లలిత, మధుబాబు, గుణశేఖర్, పూర్ణిమ, తులసి కుమార్, దేవిబాల, సరస్వతి, శిరీష, లవకుమార్, రాజశేఖర్, ఎల్లమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ ఛైర్‌పర్సన్ మధుబాల

క్షుణ్ణంగా ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన

నగర కమిషనర్ అరుణ తనిఖీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఓటరు నమోదు, తొలగింపు, సవరణల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని కమిషనర్, ఏఈఆర్వో డాక్టర్ జె.అరుణ బిఎల్ఓలను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 150 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న దరఖాస్తు పరిశీలన కార్యక్రమాన్ని ఆదివారం కమిషనర్ అరుణ ఆకస్మితంగా తనిఖీలు చేశారు. ఎమ్జీఆర్ వీధి, మిట్టూరు, శాంతినగర్ తదితర ప్రాంతాల పరిధిలో కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. బిఎల్వోల వద్దనున్న ఫారం 6, 7, 8 దరఖాస్తులు, దరఖాస్తులకు జతచేసిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, సదరు దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా సవరణ -2024 కార్యక్రమం డిసెంబర్ 9వ తేదీ వరకు జరుగుతుందని, ఈ సమయంలో కొత్తగా ఓటు హక్కు నమోదుతో పాటు, తొలగించడం, మార్పులు చేర్పులకు అవకాశం ఉన్నట్లు వివరించారు. ఇదే విషయాన్ని బిఎల్వోలు పోలింగ్ కేంద్రం స్థాయిలో విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తులతో పాటు అందిన ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన ద్వారా తనిఖీ చేయాలన్నారు. అన్ని సక్రమంగా ఉంటే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. డిసెంబర్ 2, 3వ తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమంపై పోలింగ్ కేంద్రాల స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సీఎంఎం గోపి, బిఎల్వోలు పాల్గొన్నారు.

దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి

బిఎల్వోలు క్షేత్రస్థాయిలో స్వీకరించిన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపు దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సకాలంలో లాగిన్‌లో అప్లోడ్ చేయాలని ఈఆర్ఓ, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. ఆదివారం కార్యాలయం నుండి బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ ఏఈఆర్వోలు మాట్లాడుతూ బిఎల్వోలు ఇప్పటివరకు స్వీకరించిన ఫారం -6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పక్కాగా విచారించాలన్నారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం, నిబంధనల మేరకు సక్రమంగా ఉన్న దరఖాస్తులను బిఎల్వో లాగిన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. దరఖాస్తులు అప్లోడ్ ప్రక్రియలో ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న నగర కమిషనర్

ఉపన్యాసాల్లో మునిగిన అధికారులు

ఎండలో ఖోఖో క్రీడాకారుల అవస్థలు

ఎండలో అవస్థలు పడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: జిల్లా స్థాయి ఖోఖో క్రీడాపోటీలు ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదనాంలో నిర్వహించారు. అంతకు మందు క్రీడావందనం ర్యాలీ నిర్వహించి మైదనాంలో దాదాపు రెండు గంటల సేపు ఎండలోనే క్రీడాకాలను కూర్చోబెట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపన్యాసాలు సాగించారు. ఎండకు తట్టుకోలేక క్రీడాకారులు సొమసిల్లి పడిపోతున్నా వారు మాత్రం ఉపన్యాసాలు మాత్రం ఆపే పరిస్థితి లేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. కనీసం క్రీడాకారులకు అవసరమైన నీడ, నీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి: ఎంపీపీ

యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ అమరావతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 67వ ఖోఖో జిల్లాస్థాయి పోటీలు డిఎస్ఓ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ అండర్-14లో యువతీ యువకులను ప్రోత్సహించాలని, రాష్ట్రంలోని 13 జిల్లాలలో క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో రాణించిన వారు భవిష్యత్తులో ఉత్తమ స్థానానికి చేరుకుంటారని ఆకాక్షించారు. జడ్పిటిసి సోమశేఖర్, ఎంఈఓ నాగేశ్వరరావు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శోభాయమానంగా శ్రీవారి పుష్పయాగం

ప్రజాశక్తి- తిరుమల: పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణానక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ మహోత్సవం శోభాయమానంగా జరిగింది. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామి, అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది. ఈకార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి పాల్గొన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, ఉద్యోగుల వల్లగానీ, భక్తుల వల్లగానీ జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారంలో గల కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. చామంతి, వక్షి, సంపంగి, సెంటు జాజులు, పొగడ, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం, తామర, కలువ, మొగలిరేకులు, మానసంపంగి, నిత్యమల్లి, మనోరంజితం, పారిజాతం పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఈసందర్భంగా వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలను పఠించారు.

ఉద్యానవన డెప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం

శ్రీవారి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించేందుకు దాతల నుంచి పుష్పాలు సేకరించేందుకు కషి చేసిన టీటీడీ ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులును పారుపత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెఈవో సదాభార్గవి, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, వీజీవో నంద కిషోర్, పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-సోమల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చెన్నైకి చెందిన ఎంఎన్ఐ ఆసుపత్రి సౌజన్యంతో కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 9గంటలకు శిబిరంలో వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

మదనపల్లికి తరలిన నాయకులు

ప్రజాశక్తి-కుప్పం: మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన హలో మాల చలో మదనపల్లి కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. ఆదివారరం కుప్పం నుంచి నాయకులు కన్నన్ ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట కందస్వామి, వెంకటేష్, విజయ్ కుమార్, మునస్వామి తదితరులు ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని పాత వెంకటాపురం పంచాయతీ అగ్రహారం దళితవాడలో ఆదివారం జరిగిన వివాహానికి డిప్యూటి సిఎం నారాయణస్వామి హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వెంకటేష్, రాజా, లారెన్స్, గుణశేఖర్‌రెడ్డి, బాబు నాయుడు, బాబురెడ్డి, వెంకటరెడ్డి, కుట్టి ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకి నివాళి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సత్యప్రభ తృతీయ వర్ధంతి సందర్భంగా జిజెఎం ట్రస్ట్ ఛైర్మన్ గురజాల జగన్‌మోహన్ ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆదివారం కొంగారెడ్డిపల్లి లక్ష్మీనగర్ కాలనీలోని తన జిజెఎం ట్రస్ట్ కార్యాలయంలో సత్య ప్రభ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చిత్తూరులో ఆమె చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-నగరి: నగరిలో కాంగ్రెస్ నేతలు మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ 106 జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఆదివారం నగరి టవర్‌క్లాక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఎపి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, ఏఐసిసి సభ్యులు భానుమూర్తి, పీసీసీ ప్రధాన కార్యదర్శి బాబు, నటరాజ మొదలియార్, జిల్లా కార్యదర్శి దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

సఫి అహ్మద్ ఖాద్రికి సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గా నియమితులైన శుభ సందర్భంగా సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రినీ అంజాద్ జాలీ తదితరులు సన్మానించారు. తిరుపతిలోని గాయత్రి పీఠం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన ఎస్‌వి యు ఉర్దూ విభాగానికి చెందిన అంజాద్ అలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాకు చెందిన మహల్ గురువు హజ్రత్ సయ్యద్ షా రియాజ్ బుఖరి, ఎస్‌వియు సెనేట్ మెంబర్ షేక్ మోహిద్దీన్ బాషా, సయ్యద్ తాకీ అహమద్ ఖాద్రి, సయ్యద్ సాకీబ్ ఖాద్రి షా పాల్గొన్నారు.

20 నుండి ఫైల్స్ , పిష్టులాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని తుడా రోడ్డు మార్గంలోని తాతనగర్ లో అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద సెంటర్ , సుమన అనో రెక్టల్ హాస్పిటల్ లో ఈ నెల 20, 21 తేదీల్లో ఉచిత అవగాహన సదస్సు, ఫ్రీ కన్సల్టెంట్ ల ద్వారా రోగులకు ఉచిత శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద సెంటర్ సుమన అనో రెక్టల్ హాస్పిటల్ డాక్టర్ ఎం.భాస్కర్ రావు పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ వ్యాధులపై రీసెర్చ్ చేస్తున్నామని క్షార సూత్ర, క్షార కర్మ, అగ్నికర్మల ద్వారా లేజర్ చికిత్స విధానంతో ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. ఈ ఫ్రీ క్యాంపునకు వచ్చే రోగులు వారి పాత మెడికల్ రిపోర్ట్‌లను వెంట తీసుకురావాలన్నారు. వివరాలకు 9849147330 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు సునంద, శుభం, జైపూర్‌కు చెందిన ఆదిత్య ఆసుపత్రి మేనేజర్ గోపి పాల్గొన్నారు.

రాజేష్ కుమార్‌కు డాక్టరేట్

ప్రజా శక్తి-తిరుపతి (మంగళం): నెల్లూరు జిల్లా కావలికి చెందిన పొనుగోటి రాజేష్ కుమార్ తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ రమేష్ బాబు పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆఫ్ సంపెరిస్టాటిల్టిక్ ఫ్లోస్ త్రూ చానల్స్ విత్ పర్మిబుల్ వాల్స్' అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. ప్రస్తుతం రాజేష్ కుమార్ శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి రాజేష్ కుమార్‌ను అభినందించారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి-రామకుప్పం: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని పంద్యాల మడుగు పంచాయతీలో ఆదివారం 'గతం గుర్తు చేసుకుందాం.. బాబు రుణం తీర్చుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ చంద్రబాబు ముందు చూపుతో అనేక పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వ్యవసాయ పంటలకు సబ్సీడిల ద్వారా పనిముట్లు, డ్రిప్‌లు అందించి ఆదుకున్నారన్నారు. మహిళలకు బ్యాంకు రుణాలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో చంద్రబాబును గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సురేష్‌బాబు, మునస్వామి, ఆనందరెడ్డి, అంజనేయరెడ్డి, సుబ్రీ, అప్పాల, మురళి, సురేష్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన

గుడుపల్లిలో

ప్రజాశక్తి-గుడుపల్లి: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక కస్తూరిబగాంధీ పాఠశాలలో పోలీసులు దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పెషల్ బ్యాంచ్ పోలీస్ పన్నీరునాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి, గ్రంథాలయ అధికారిణి సుగుణమ్మ పాల్గొన్నారు.

సోమల: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు దిశ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

ప్రభుత్వ వసతి గృహానికి కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలో గల ప్రభుత్వ బాలుర వసతి గృహానికి హెల్పింగ్ టు అదర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ, సభ్యులు రఘునాథ్, శ్రీనివాస్, నాగరాజు కంప్యూటర్ ను అందించారని ప్రభుత్వ బాలుర వసతిగృహం పర్యవేక్షణ అధికారి షణ్ముఖరావు ఆదివారం తెలిపారు. బాలుర వారోత్సవాలలో భాగంగా సాంకేతికత వినియోగం, దుర్వినియోగం అనే అంశాలపై బాలురకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సుధాకర్, ఉప పర్యవేక్షణ అధికారి త్రినాథ్ రావు, బాలుర సంక్షేమ అధికారి మోహన్ బాబు, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్న పాలకులు: ఏఐకెఎస్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య అన్నారు. బిఎన్‌కండ్రికలో బుర్ర చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం జిల్లా రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సబ్సిడీలు పూర్తిగా విస్మరిండంతో రైతులు అల్లాడుతున్నారన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే దీనిపై పోరాటాలు చేపడుతామనిహెచ్చరించారు. ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకులు జనార్ధన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, కత్తిరవి, పార్థసారథి బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

రక్షణ గోడను నిర్మించాలి: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలోని చెన్నాయిగుంట చెరువుకు ఆనుకుని ఉన్న రామచంద్ర నగర్ వద్ద స్థానిక ప్రజలకు రక్షణగా గోడను నిర్మించాలని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్ చేశారు. ఆదివారం 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' లో భాగంగా రామచంద్ర నగర్‌లో పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం చూపుతామని స్థానిక ప్రజలకు నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, అజిత్ భాష, మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, గ్రామ మహిళా అధ్యక్షురాలు అనసూయ, రాధాకృష్ణ, జ్యోతికృష్ణ, జనార్ధన్, పట్టాభి, రాంజీ, ప్రభాకర్, గంగాధర్, జనసేన నాయకులు సాయి, దామోదరం పాల్గొన్నారు.

శాలివాహనులకు వైసీపీ చేసిందేమీ లేదు: టిడిపి

పజాశక్తి-రేణిగుంట: శాలివాహన సామాజిక వర్గానికి వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదని శాలివాహన సమితి తిరుపతి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ అన్నారు. ఆదివారం రేణిగుంట పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ సనాతనంగా కుమ్మరుల చేతి వృత్తుల ద్వారా ఆవిష్కృతమైన వస్తువులను నేటి తరం వరకు వినియోగిస్తున్నారంటే కుమ్మరుల ఆవశ్యకత ఈ సమాజానికి ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. అలాంటి శాలివాహన సామాజిక వర్గానికి సంబంధించి వైసిపి ప్రభుత్వం ఎలాంటి లబ్ధి చేకూర్చిందో బహిర్గతం చేయాలన్నారు. అనాదిగా కాలుష్య రహిత వినాయక విగ్రహాలను తయారు చేసుకునే కుమ్మరులకు మట్టి సేకరణలో అడ్డు తగిలారని, ఇది ఎంతటి వివక్ష చూపుతున్నారో అర్థమవుతుందన్నారు. శాలివాహన సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ టిడిపినే నమ్ముకున్నారని, రాబోవు ఎన్నికల్లో ఓట్ల ద్వారా శాలివాహనుల సత్తా వైసీపీ ప్రభుత్వానికి చూపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర శాలివాహన కమిటీ సభ్యులు పొన్న రవికుమార్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్, గాండ్ల సాధికార కమిటీ నాయకులు జగన్నాథం, తెలుగు యువత అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, వడ్డెర సాధికార సమితి పార్లమెంటు కన్వీనర్ కోనంగి శ్రీరామ్, నాగలాపురం టిడిపి అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, తెలుగు యువత టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆవుల రాంప్రకాష్ యాదవ్, సురేష్ కుమార్ యాదవ్, శ్రీరాములు రెడ్డి, బాలాజీ, సుధాకర్, లక్ష్మయ్య, జీవన్ పాల్గొన్నారు.

ఏపీ ఎస్‌సి, ఎస్‌టి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా రామ్మూర్తి

ప్రజాశక్తి-పాకాల: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులుగా కె రామ్మూర్తి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఏకగ్రీవం గా ఎన్నికైన రామ్మూర్తిని మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కె బాబ్జీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సమస్యల పట్ల అతనికున్న పోరాట పటిమను కొనియాడారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖ రాలను అధరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు రామయ్య, ప్రభు, వెంక టస్వామి, యువరాజు, చంద్రశేఖర్, వెంకట రత్నం, సీనియర్ సిటజన్స్ వెంకటస్వామి, మునిరత్నం పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?

ప్రజాశక్తి -సత్యవేడు: 'నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం ఏమిటి?' అని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే ఎం సురాజ్ తనయుడు సూరజ్ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూరజ్ ఆనంద్ సత్యవేడు నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల దీపావళి పర్వదినం సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి, తదితర కీలక నాయకుల ఫొటోలతో ముద్రించిన ఫ్లెక్సీలను నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాల్లో ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీలు గంటల వ్యవధిలోనే తొల గించే శారని దీనికి కారణం అధికార పార్టీ నాయకులే అని ఆరోపిస్తూ సూరజ్ ఆనంద్ సత్యవేడు ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎం సురా జ్ ఇక్కడ 10 ఏళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసి, నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్రవేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన వారసుడిగా తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తాను 2013 నుంచి వైసీపీలో కొనసాగుతున్నట్లు వివ రించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫొటోలతో నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ తాను ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించాల్సిన అవసరం ఏమిటి? అని ప్రశ్నించారు. ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన తనకు వచ్చిన నష్టమేమీ లేదన్నారు. ఈ చర్యలతో నియోజకవర్గంలో తనకు గుర్తింపు వచ్చిందన్నారు. ఫ్లెక్సీలను తొలగింపు విషయమై చట్టపర చర్యలు తీసుకునేందుకు ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి కూడా తీసుకు వెళతామని ఆయన తెలిపారు.

ట్రైనింగ్ పేరుతో అంగన్వాడిని బెదిరించడం దారుణం

- అధికారుల తీరును ఖండించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని డిసెంబర్ 8 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు వెళుతున్న సందర్భంగా నేడు ప్రాజెక్టు కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం తెలియజేసి సమ్మె నోటీసు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల యూనియన్ నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు అంగన్వాడీలు సోమవారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం తెలియజేసి వినతి పత్రాలు ఇవ్వడానికి కార్యక్రమాన్ని నిర్ణయించగా అదే రోజు ట్రైనింగ్ పేరుతో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ అంగన్వాడీలను బెదిరించే కార్యక్రమం చేయడాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించకుండా ఎప్పుడు కార్యక్రమం పెడితే అప్పుడే అన్ని రకాల ట్రైనింగ్ కార్యక్రమాలు గుర్తుకు వస్తాయని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీల సమస్యలను పరిష్కారం కోసం పదేపదే జాయింట్ సమావేశం నిర్వహించాలని కోరుతున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గం, రాష్ట్ర డైరెక్టర్, కమిషనర్లు జిల్లా కలెక్టర్ స్పందించి సమన్వయ కమిటీలు జరపమని చెప్పినా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జరపకపోవడం దారుణమన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయమని ఫిర్యాదులు చేస్తే ఆ ప్రాజెక్టులకు వెళ్లి అంగన్వాడీలను బెదిరించే పనుల్లో ఉన్నారంటే సిడిపిఓ వాళ్లకి పిడికి ఉన్న బంధం అనుమానాలకు దారితీస్తున్నది, ఇప్పటికైనా జిల్లా అధికారులు చిత్తశుద్ధితో ఆలోచించి అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సోమవారం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసే అంగన్వాడీలను ప్రాజెక్టు అధికారులచే బెదిరింపులకు మానుకోవాలని వారిచ్చే వినతిపత్రాలు తీసుకొని ప్రభుత్వానికి పంపాలని కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

కోడెద్దుల రంకెలు..యువత కేరింతలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కోడెద్దుల జోరు పందాలతో.. యువత కేరింతలతో జల్లికట్టు ఆనందోత్సాహాల నడుమ హోరాహోరీగా సాగింది. ఆదివారం మండలంలోని నెల్లిపట్లలో జల్లికట్టు నిర్వహించారు. వైస్ ఎంపిపి రూనజయకుమార్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. తమిళనాడు, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఎడ్లు వచ్చాయి. గెలుపొందిన విజేతలకు రూ.లక్ష బహుమతులు ప్రకటించారు.

రాష్ట్రమంతటా బిసిలుగా గుర్తించడం సంతోషదాయకం

- మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మూడు జిల్లాల్లో మాత్రమే బిసిలుగా గుర్తించబిడిన మొదలియార్‌లను రాష్ట్రమంతటా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం సంతోషదాయకమని కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ అన్నారు. ఆదివారం నగరంలోని మొదలియార్ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు హాజరైయ్యారు. ముందుగా మరుదు పాండియర్ సోదరుల చిత్రపటానికి పూలమలవేసి నివాళ్లు అర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదలియార్‌లను బిసిలుగా గుర్తించి జివో విడుదల చేసినందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజశేఖర్, ఏజీ బాలాజీ, సుందరం, నవీన్, జ్ఞాన జగదీష్, రాంగణేష్, శేఖర్, కల్పన, సుగుణమ్మ, బుల్లెట్ అప్పు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో ఉత్తేజం నింపడానికే క్రీడలు..

ప్రజాశక్తి- రేణిగుంట : అమర రాజా ఉద్యోగుల్లో ఉత్తేజం నింపడానికే క్రీడలు నిర్వహిస్తున్నామని మంగళ్ ఇండస్ట్రీస్ ఏవిపి సుధాకర్ పేర్కొన్నారు. అమర రాజా 38వ ఫౌండేషన్ డే క్రీడల ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం అమర రాజా ఫౌండేషన్ డే సంబరాలు డిసెంబర్ 20వతేదీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అమర రాజా ఉద్యోగుల కోసం వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తున్నారు. తిరుపతి ఎస్వీ అగ్రికల్చర్ కాలేజ్ గ్రౌండ్‌లో క్రికెట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్వీ అగ్రికల్చర్ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రవికాంత్ రెడ్డి, మంగళ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏవిపి సుధాకర్, మంగళ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జీఎం రమణకుమార్, అమర రాజా ఎలక్ట్రానిక్స్ జీఎం రమేష్ బాబు, మంగళ్ ఇండస్ట్రీస్ హెచ్ ఆర్ మేనేజర్ రవికుమార్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ క్రికెట్ ప్లేయర్స్ ముందు భద్రతని దృష్టిలో పెట్టుకొని ఆడాలని సూచిం చారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ మంచి టీం స్పిరిట్ తో ఆడాలని తెలిపారు. మన సంస్థ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తూ ఉద్యోగులలో ఉతేజం నింపడం చాలా ఆనందకర విషయం అని తెలిపారు. అడిగిన వెంటనే ఆడటానికి గ్రౌండ్ ఇచ్చినందుకు డాక్టర్ రవికాంత్ కి కృతజ్ఞతలు తెలిపారు. మైదానంలో జరిగిన క్రికెట్‌లో రోస్ మేరీ టీం ఆర్చిడ్ టీం పై టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. రెండో మ్యాచ్ తులిప్ అండ్ దాహ్లియ మధ్య మ్యాచ్ నిర్వహించారు. మొదట రోజ్మేరి టీం ఆర్చిడ్ టీం పై గెలుపొందింది. ఈ వేడుకకు 38వ ఫౌండేషన్ డే ఛైర్ పర్సన్ కిరణ్ కుమార్, కో ఛైర్ పర్సన్ విశోక్ కిరణ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ గా భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ

పారదర్శకంగా చేయాలి: ఆర్‌డివో

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరిచేయాలని డోర్ టు డోర్ సర్వే అధికారులు సిబ్బందికి సూచించారని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు డివిజన్ పరిధిలోని తహశీల్దారులు బూత్ లెవెల్ ఆఫీసర్లతో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌పై ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అధికారులు, సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో తప్పులను సరి చేసేందుకు డోర్‌టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని ఫామ్ నెంబర్ 6, 7 వినియోగంపై క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సిబ్బందికి సూచించారని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో సవరణలు వీలైనంత త్వరగా పార దర్శకంగా పూర్తి చేయాలని సూచిం చారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో సవరణలు వీలైనంత త్వరగా పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.

రోడ్డుపై మురుగునీరు

వాహన చోదకులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అన్నిచోట్ల పరిసరాలు పరిశుభ్రం చేయాలని ఆదేశాలు చేస్తున్నా పుత్తూరు మున్సిపాల్టీలో అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తూ వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారింది. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పుత్తూరు పట్టణంలో స్థానిక కార్వేటి నగర్ రోడ్డు మండపం సమీపంలోని రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు కాలువలో వెళ్లకుండా మురికి నీటితో పాటు చెత్త, మట్టి చేరడంతో డ్రైనేజీ కాలువలో వెళ్లాల్సిన నీరు రోడ్డుపై పారుతున్నాయి. ఆ రహదారిలో వెళుతున్న వాహనదారులకు జారి కిందపడి ప్రమాదానికి గురి అవుతున్నారు. అంతేకాకుండా ఆ వాసన పీలుస్తున్న సమీపంలోని ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. దోమలు చేరడంతో విష జ్వరాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి కాలువలో కూరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించి ప్రమాదాలు నివారించాలని, లేని పక్షంలో చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు కలిసికట్టుగా మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

గతుకుల రోడ్డు.. భయం గుప్పెట్లో ప్రజలు..

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఆలత్తూరు రోడ్డు అయోమయ పరిస్థితిలో ఉంది. ఆ పంచాయతీలో క్రషర్లు ఎక్కువగా ఉండటంతో అక్కడి నుండి మెటల్ లారీలు రోజూ వందల సంఖ్యలో తోలడంతో రోడ్లు పూర్తిగా కంకర తేలి గుంతలమయం అయ్యింది. ఆలతూరు, పివికండ్రిగ పంచాయతీలకు వెళ్లే ఆర్టీసీ బస్సు గుంతల రోడ్డు కారణంగా మరమ్మతుకు గురైంది. ఆర్టీసీ బస్సు ఆపే యడంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలో ఎవరైనా అనారోగ్యం పాలైతే కనీసం ఆటోలు పోవాలన్నా పరిస్థితి దుర రంగా వుంది. రోడ్డు మరమ్మతులకు టెండర్లు పిలిచి ఆరు నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్లు మాత్రం ఎవ రూ ముందుకు రావడం లేదు. పుత్తెరీ, యా లత్తురు, టీవీ కండ్రిగ రైతులు ప్రయా ణం చే యాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం స్కూలుకు వెళ్లాలన్నా బడి పిల్లలు చినుకు ప డితే వర్షపు నీటితో నిండిన గుంతల రహదారిపై కని పించక భయా ందోళనతో స్కూలుకు వెళ్లలేని దు స్థితి ఎదుర్కొంటు న్నారు. ఇకనైనా సంబంధిత అధి కారు లు ఆ రోడ్డును బాగు చేసి తమకు సాయం చే యాల ని ఆ మూడు పంచాయతీల ప్రజలు వేడు కు ంటు న్నారు. మండల ఉన్నత స్థాయి అధికారులు స్పందిం చి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

IN THE COURT OF THE PRL
JUNIOR CIVIL JUDGE CHITTOOR
I.A.No.602 of 2022
O.S.No. 632 of 2022

Between :
S. Ammulu ....Plaintiff
And
R. Hemanth Reddy .....Defendant

SUIT SUMMONS TO THE DEFENDANT/RESPONDENT

To,
R. Hemanth Reddy,
S/o.Raghava Reddy, aged about 50 years, Hindu, Business residing at D.No.25-480, Opp to Balaji Achari, R.R. Garden, Reddy Gunta, Chittoor.
Phone No. 9490486380.

The above suit has been filed by the pliantiff for permanent injunction against you in the above court. The case was posted to 04.12.2023 for your appearance. Therefore you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about 10.30a.m. on 04.12.2023. Failing which the case will be decided by setting you as expartee.

V. JAYA KUMAR,
ADVOCATE, CHITTOOR.